# తొలి విజయం

★

రచన : శ్రీ చింతలూరి మల్లిఖాబు



అప్పుడే చిన్న వర్షపుజల్లు వచ్చి వెలసిపోయింది. అంతకు ముందు వారంరోజులవరకు తెరపి యివ్వడంవల్ల కొత్త ఆరి గట్టిపడి, అడుగులుపడ్డ వీధులు మళ్ళీ చెత్తడి చిత్తడిగా తయారయ్యాయి. పల్లె ప్రజలు ఆడ-మగ, పిల్లలు-పెద్దలు అక్కడక్కడ గుంపులుగూడి కుతూహలంగా మాట్లాడుకోడం మొదలెట్టారు. ఆవేళ ఆవూరి పంచాయతీ ఆఫీసువద్ద పశువులవేలం జరుగబోతుంది. అవిషయం గురించే ప్రజలంతా కొత్తగా-వింతగా చెప్పుకోసాగారు.

నిజానికి పశువుల వేలమనేది ఆశ్చర్యకరమైన విషయంగా ఎవరూ చెప్పుకోరు. కాని రంగాపురంగ్రామంలో పంచాయతీ పరిపాలన వచ్చినదగ్గరనుంచీ ఇంతవరకు ఇలా బందెలదొడ్డిలో పశువుల్ని వేలం వేయడమనేది అసలు ఎన్నడూ జరగనేలేదు. అయినా వేలం వేయడమనే పద్ధతి ఈప్రజలకి తెలియనిసంగతేం కాదు. అయితే విశేషమేమిటంటే తలవని తలంపుగా యిప్పుడు హఠాత్తుగా వేలంనోటీసు ప్రకటించడం, అందుగురించి ఊళ్ళో దండోరా వేయించడం, ముఖ్యంగా ఈరోజు వేలంపాట జరిపించబోతుండడమే।

ఊరిప్రజలు కొందరు సంతకాలుచేసి ఈ పశువుల విషయమై పై అధికారులకు పిటీషను పంపారట। అ పిటీషను అటు వెళ్ళిందో లేదో, ఈసంగతి తెలుసుకొన్న పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగారు వేలంనోటీసు తయారు చేయించి ఊళ్ళో ప్రకటించారు. ఈవిషయం ప్రజలకి ఎంతో ఆసక్తికరంగా, ఎంతో ఆందోళనకరంగా తయారైంది. తరువాత ఏం జరుగుతుందో అని అందరూ తక్కిన పరిణామాలగురించి పరిపరివిధాలా ఆలోచిస్తున్నారు.

ఇంతకాలం మన్నుదిన్న పంజేరుగొడ్డులావున్న ఆ గ్రామం, ఇప్పుడిప్పుడే నిస్తబ్ధతని వదిలించుకొని కొంచెం సంచలనం పొందసాగింది।

సుదీర్ఘకాలంనుంచీ ఆ ఊరికి పానకాలస్వామిగారే వరుసతప్పకుండా పంచాయతీ ప్రెసిడెంటుగా వుంటున్నారు. ఎలక్షన్లు వచ్చినపుడు ప్రతిసారీ ఆ ఏరియాప్రజలు ఎంతో అభిమానంతో పానకాలస్వామిగార్నే పంచాయతీ ప్రెసిడెంటుగా ఏకగ్రీవంగా ఎన్నుకొంటున్నారు. చదువుకున్నవాడు, తెలివిగలవాడూ, శ్రీమంతుడూ కావడంవల్ల రంగాపురం గ్రామ పంచాయతీకి పరిపాలకుడుగా ఉండడానికి ఆయనే అన్నివిధాలా అర్హుడని అక్కడి ప్రజలందరి ప్రగాఢ విశ్వాసం. గతసంవత్సరం ఎన్నికల్లో ఒకరిద్దరు కుర్రకారు వేరొకర్ని పంచాయతీ ప్రెసిడెంటుగా నిలబెట్టాలని ఆలోచన చేసినా పెద్దలంతా మంచిమాటలతో వాళ్ళకి సర్దిచెప్పి, పానకాలస్వామినే బలపర్చేలాచేసి, ఆయనకు ఆసారికూడా గ్రామపెత్తనం కట్టిపెట్టారు.

ఈసారికూడా ఏకగ్రీవంగా పదవి చేపట్టడంతో పానకాలస్వామికి పట్టపగ్గాలు లేకుండా పోయినయ్. మొదట్లో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చూపించిన ఉత్సాహం తర్వాత పూర్తిగా తగ్గించుకున్నాడు పానకాలస్వామి. ఆఖరుకు ఈ పంచాయతీనే వదిలిపెట్టి దూరంగావున్న చిన్నసైజు టౌనులాంటి మరో ఊరిలో బిల్డింగ్ కట్టించుకొని అక్కడే కాపురముంటూ, వ్యాపారం వెలిగించడం మొదలెట్టాడు. ఇండ్లపన్నులవసూలుకు, బందెలదొడ్ల నిర్వహణకుమాత్రం ప్రత్యేకమై శ్రద్ధవహించి పనిచేస్తూ ఇతర ప్రజోపయోగ పంచాయతీ విధులేమీ పట్టించుకోకుండా,


SEI


IS 325

* మోటారులు, * పంపులు.

* మోనోబ్లాకులు.

వ్యవసాయానికి, పరిశ్రమలకు
అత్యుత్తమమైనది.





:తయారించువారు:

సదరన్ ఇంజినీరింగ్
ఇండస్ట్రియల్స్

343, అవనాశి రోడ్డు-కోయంబత్తూరు-641 037.

బ్రాంచీలు:—

30, తంబుచెట్టి వీధి, మదరాసు-600 001.
88, అరుణాచల ఆచారి వీధి, సేలం-636 001.

దక్షిణ ప్రాంతానికి విక్రయ ఏజెంట్లు:—

గార్డెన్ ఉడ్‌రాఫే ఏజెన్సీస్ (ప్రైవేట్) లిమిటెడ్,
7/21, బీచ్ రోడ్డు, మదరాసు-600 001.

అసలు ఇక్కడి ప్రజలతోనే ఏమీ సంబంధంలేకుండా ప్రవర్తించసాగాడు.

ఏ వార్డులోనూ ఒకరోడ్డు వేయించినట్లు లేదు. ఏ వీధిలోనూ మంచినీటిసౌకర్యం కల్పించినట్లు లేదు. ఎక్కడో సందుగొంక నడవడానికీ, పశువులు తిరగడానికీ యిబ్బందిగావుంటే, రైతులే మట్టి పోసుకుని సరిచేసుకుంటే, ఆ గోతులు వగైరా కొలిపించుకొని ఈ పానకాలస్వామిగారు కొత్తరోడ్డు నిర్మించినట్లుగా కొంత సొమ్ము ఖాంక్షను చేయించుకున్నాడు. ఇంటికొక వాసం, గుంజా ప్రోగుచేసి, ప్రజల శ్రమదానంతో నిర్మించిన పంచాయతీ ఆఫీసు గృహానికి బిల్లుచేసి సొమ్ము చేసుకున్నాడు. ఇటీవలే పంచాయతీ ఏరియాలో కుక్కల్ని చంపించే కార్యక్రమంలోకూడా పెద్దమొత్తం డబ్బు కాజేశాడు. ఆఖరుకు మార్కెట్ ఏరియా పాటకూడా తానే స్వాధీనపరుచుకుని వేలకు వేలు సంపాదించుకుంటున్నాడు. పేరుకు మాత్రం ఈ కంట్రాక్టు లన్నీ బావమరిది పేర. పెట్టుబడులూ, లాభాలూ పానకాలస్వామివే. పంచాయతీ పర్నిచరు ఎవరు ఉపయోగించుకొంటున్నారో తెలియదు. రేడియో అంటూ వుందిగాని, అది ప్రెసిడెంట్‌గారి స్వగృహంలోనే కాలక్షేపం చేస్తోంది. మరైతేమాత్రం బందెడదొడ్డి మిక్కిలి జాగ్రత్తగా నిర్వహింపబడుతోంది. సంవత్సరం పొడుగూనా ఈ బందెల దొడ్డికున్న ఆదాయం ఈప్రాంతంలో మరేదానికీ పఠంచదు. పైర్లలో పడ్డా పడకపోయినా, పశువుల్ని తోలుకొచ్చి పదిలంగా బందెలదొడ్డిలో చేర్పించడానికి కూడా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయించాడట పానకాలస్వామి. ఈ బందెలదొడ్డిలో పడిన పశువులకి యీయ విప్పించేది అన్నీ దొంగ రసీదులే. ఇందులో ఎంత పంచాయతీనిధుల కెళ్తుందో, మరెంత ప్రెసిడెంటుగారి స్వంతకాతా కెళ్తుందో ఎవరికీ తెలీదు, ఒకోసారి బందెలదొడ్లో పడ్డ పశువుల తాలూకు ఆసాములు సకాలంలో రాకపోతే, వాటిని వేలం పెట్టకుండా ప్రెసిడెంటుగారు సొంతం చేసుకోవడంకూడా మామూలే. అంతేకాదు. పొరుగూరువాళ్ళవి మంచిపశువులు బందెడదొడ్లో పడితే, ఎవరికీ తెలియకుండా రాత్రికి రాత్రే దగ్గర్లోవున్న రాష్ట్ర సరిహద్దు దాటించి, వాటిని లాభసాటిగా అమ్మించడంకూడా ఆయన కలవాటే.

అయితే ఇందులో ఇన్ని అవకతవకలు జరుగుతున్నా, పంచాయతీ మెంబర్లుగాని, ప్రజలుగాని ఎవరూకూడా ఇదేమిటని అడిగినవారు కాదు. అందుకు కారణం వీళ్ళల్లో ఎక్కువమంది రెక్కాడితేగాని డొక్కాడని పేదవాళ్ళు. ప్రెసిడెంటుగారితో పేచీ పెట్టుకుంటే, ఎప్పు డేప్రమాదం

తెచ్చిపెడతాడోనని వాళ్ళభయం. ఇక మధ్యతరగతి రైతు లున్నారంటే అప్పుకీ, సప్పుకీ ఆయనతో అవసరం. కలహం తెచ్చుకుంటే ఎక్కడ బిగదీస్తాడోనని భయం. ఇంకొందరు అవకాశవాదులు - వారికి గ్రామాభ్యుదయంలో పని లేదు. పానకాలస్వామి వంచనచేరి పనులు చేయించు కోవడంలో ప్రవీణులు. ఇంకోరకంవాళ్ళు కి ఊరందరికీ లేంది తమకొక్కరికి ఎందుకు లెమ్మనుకొనేవాళ్ళు - పెద్దల భయానికి తటస్తంగా వూరుకునేవాళ్ళు-ఇట్లా కొంతమంది.

ఇలా ప్రజలు ఎవరికి ఏమి పంచాయతీ సమస్యలలో జోక్యం కల్పించుకోకుండా వుంటుంటే, అది, వారి తెలివి తక్కువగా, పిరికితనంగా భావించి, ప్రెసిడెంటు పానకాల స్వామి మరీ పెచ్చు రేగిపోయాడు, ఇంటిపన్నులు, వృత్తి పన్నులు వసూలు చేయడానికి ముఖం చెల్లక, పై అధి కార్లను తీసుకవచ్చి, జీపులు ఇండ్లముందు నిలబెట్టి, నిర్బం ధంగా నిముషాలమీద వసూలు చేయించాడు. కట్టలేనివాళ్ళ తలుపులు పీకించాడు. మంచాలూ, కంచాలూ జప్తు చేయిం చాడు. లోగడ పంచాయతీ ప్రెసిడెంటుపదవికి పోటీ చెయ్యాలని ప్రయత్నం చేసిన కుర్రకారుమీద కారాలు, మిరియాలు నూరాడు. సంఘవిద్రోహులని చాడీలుచెప్పి పోలీసుస్టేషన్‌కి లాగించి అవమానాలు చేయించడం ప్రారం భించాడు.

ఇలాంటి పరిస్థితుల్లో ఎంతటి అమాయకులైనా, ఎంత అణగిమణిగి వుండేవాళ్ళయినా, ఎంత తటస్తంగా వుండే వాళ్ళయినా ఎంతకాలము సహించి వూరుకోగలరు? క్రమ క్రమంగా అందరిలోనూ అసంతృప్తి, ఆందోళన చెల రేగాయి. తమ గ్రామసంక్షేమం తమ కళ్ళముందరే గాలికి వదలివేయబడి, అధోగతిపాలవడం వారందరికీ తీరని బాధా కరమైంది. తమ గ్రామాన్ని పునరుద్ధరించుకోవాలనే కాంక్ష ప్రతిఒక్కరిలోనూ ప్రబలమైంది. ప్రజాభిమానాన్ని అధికార పాటవాన్ని తన స్వప్రయోజనాలకోసం వినియోగించుకొం టున్న పానకాలస్వామి ఆటలు పట్టించడానికి, తద్వారా తమ పంచాయతీ పరిస్థితులు చక్కబరుచుకోడానికి, ఒక్క పెట్టున ప్రజలందరూ కృతనిశ్చయులైనారు. యువకుల ముందంజ, పెద్దల సారథ్యం - ఆ రంగాపురం పంచాయతీ చరిత్రలోనే కొత్తమలుపుకు నాంది పలికింది.

'పిటీషను పెట్టగానే సరా? ఇప్పుడు వేలం వేస్తున్నారు. వీళ్ళంతా ఏం చెయ్యగలరు?'





# Santhi Diamonds

Prop: **B. K. N. Kannan**

37, Big Sowrastra Street,

**TIRUCHIRAPALLI - 620 008.**

మేము అత్యుత్తమమైన ఒకలీన్ స్టార్ డబుల్ కటింగ్

శాంతిస్టార్ కమలములు మీ నగలకు అతి ప్రకాశాన్ని చ్చేరీతిగా

తయారిస్తున్నాము.

రసాయనిక వజ్రాలను తయారించుటలో

మాదొక ప్రత్యేకత.

'పీళ్ళదంత ఆరంభశూరత్వం! పైకి రిపోర్టులు పంపిన సంగతి అప్పుడే వెల్లడి చేసుకుంటారా? అందుకే ప్రెసిడెంటు సర్దుకున్నాడు. ఏమిటి ప్రయోజనం?'

'ఏం చేస్తారు? ఈ యువకులువెళ్ళి, జరిగే వేలం ఆపు జేస్తారా?

'అసలు యివాళ ప్రెసిడెంటుగారు వచ్చి వేలంవేస్తాడా!'

'ఆయనకుకూడా పెద్దపెద్దల మద్దతు వుందంటగా?'

'వేలంవేస్తే మనం పాడొచ్చా?'

'అసలు మనవూరివా ళ్ళెవరూ పాటలో పాల్గొనకూడదని మన పెద్దలంతా నిర్ణయం చేశారటగదా?'

'ఇవాళ దెబ్బలాట జరుగుతుందేమో!'

'ప్రెసిడెంటు పోలీసుల్ని తీసుకొస్తాడట!'

— ఇట్లా ఎవరి యిష్టంవచ్చినట్లు వాళ్లు జనం కొందరు మాట్లాడుకొంటున్నారు.

కొందరు పెద్దలు, కుర్రగ్యాంగూ రచ్చబండ వద్ద సమావేశమై, ఈవేలం సమస్యని ఎలా ఎదుర్కోవాలా అని చర్చలూ, ఆలోచన్లూ చేస్తున్నారు.

సాయంత్రం నాలుగైంది. ప్రెసిడెంటుగారు ఇంకా గ్రామంలో కాలు బెట్టలేదు. ఇంక యివాల్టికి వేలం వుండదేమోనని చాలా మంది ఆశాభంగంతో, ఇండ్లకు వెళ్ళిపోతున్నారు. ముఖ్యులైన పెద్దలూ, యువకులూమాత్రం చీకటిపడేవరకూ చూచిపోదామని అలాగే కూర్చుండి పోయారు.

ఇంతలో ప్రెసిడెంటు పానకాలస్వామి, ఎమ్మెల్యే-పంచ ఎగగట్టి, ఖద్దరు ఉత్తరీయం వల్లెవాటు వేసుకొని, నిశానీదార్ వైస్‌ప్రెసిడెంటు నీలాద్రయ్య సంచిపుచ్చుక వెంట నడుస్తూంటే, జారుడు బాటమీద జాగ్రత్తగా నిలద్రొక్కుకుంటూ, ఠీవిగా అరుదెంచడం కనిపించింది అక్కడున్న వాళ్ళందరిలోనూ ఒక్కసారి ఉత్సాహం ప్రవహించినట్లయింది.

పానకాలస్వామి ఇదేమీ గమనించనట్లుగానే, వక్రంగా వాళ్ళని పరికిస్తూ పంచాయతీ ఆఫీసులోకి వెళ్ళిపోయాడు.

అక్కడ జనంలోనే కలిసివున్న ఇద్దరు ముగ్గురు పంచాయతీ మెంబర్లు ప్రెసిడెంటుగారికి స్వాగతం పల్కడంగాని, కనీసం పలకరించడం గాని చేయకుండా అక్కడే నిలబడి పోయారు.

బందెలదొడ్డి వాచ్‌మెన్, వైస్‌ప్రెసిడెంటూ కలిసి ఆఫీసులోని టేబులూ, రెండు మూడు కుర్చీలు తెచ్చి బయట పడేశారు. ప్రక్కనే ఆవరణలో తుమ్మచెట్లకి వేలం వేయబడే పశువులు కట్టివేయబడి వున్నాయి. అప్పటికప్పుడే ఎక్కడలేని జనం, తేనెటీగల్లా ఆ ప్రదేశమంతా వితగబడిపోయాయి.

పంచాయతీ ఆఫీసు పెంకులు లేచిపోయి, గోడలు పగుళ్ళిచ్చి, పడిపోవడానికి సిద్ధంగా, దెయ్యాలకొంపలా వుంది. దానిముందు తుమ్మచెట్ల కింద ప్రజలంతా ప్రోగయ్యారు.

కొద్దిసేపు అక్కడున్న పెద్దలతో యిష్టాగోష్టి జరిపిన ప్రెసిడెంటుగారు హుందాగా వేలం పాటకి ఉపక్రమించారు. టేబులుముందు నిలబడి, కళ్ళజోడు సవరించుకుని, కండువా సర్దుకొని, ఫైలుతెరచి వేలం ప్రకటన చదవసాగారు.

'అయ్యా, ప్రెసిడెంటుగారూ! చిన్నమనవి' అన్నాడు ఒకడు.

'ఏమిటి?' ప్రెసిడెంటుగారు అడిగారు.

'మాదో దరఖాస్తుందండి!'

'యివ్వండి!'

ప్రెసిడెంటుగారు అందుకోడానికి చేయి చాపారు చిరునవ్వుతో.

ఒక యువకుడు ముందుకువచ్చి, దరఖాస్తుకాపి ఒకటి ప్రెసిడెంటుగారికి యిచ్చి, మరొకటితీసి, పైకి గట్టిగా చదవడం ప్రారంభించాడు.

'మహారాజశ్రీ గౌరవనీయులైన రంగాపురం గ్రామ పంచాయతీ ప్రెసిడెంటుగారైన పానకాలస్వామిగారి దివ్య సముఖమునకు—

అయ్యా!

నేడు వేలమునకు పెట్టబడిన పశువులు కొన్ని ఆరు నెలలక్రితమున్నూ, మరికొన్ని సంవత్సరంక్రితమున్నూ బందెలదొడ్డిలో పడినవిషయము ప్రజలందరికీ తెలిసిన సంగతే. వీటిని ఇంతకాలంగా వేలం పెట్టకపోవడం పంచాయతీ నిబంధనల్ని ఉల్లంఘించడమేనని మా భావన. అంతేగాకుండా ఇప్పటివరకూ వేలం వేయకుండావుంచి, ఇప్పుడు హడావిడిగా వేలం పెట్టుటలోగల రహస్యమేమిటో మావంటి పామరులకు బొత్తిగా అంతు చిక్కడం లేదు. అంతేగాక ఈ పశువులను నిజంగా ఎప్పటికైనా వేలం పెట్టే ఉద్దేశం వున్నచో, వీటిని ఇంతవరకును ఈ గ్రామంలోని బందెలదొడ్డిలో ఉంచక, మరియొకగ్రామంలో ఎవరికీ తెలియకుండా ప్రైవేటుగా కాపుదల చేయడానికి కల కారణమేమిటో మాకు అంతు చిక్కనివిషయంగా వుంది.

ఈ పశువులతాలూకు సొంతదారులు వీటికొరకు బందెల దొడ్లలో వెదుకునప్పుడు వారికి కనిపించకుండా, మరో చోట రహస్యంగా దాచి వుంచడం పంచాయతీ చట్టంగా మేం అంగీకరించలేకపోతున్నాం. అంతేగాక ఈ బందెల దొడ్డిలో పడ్డతర్వాత ఒక ఆవు దూడని పెట్టినా, అది ఇప్పుడు పెరిగి పెద్దదైనా, దానిని ఈ పశువులవేలంలో పేరొందకపోవడానికికూడా మేము అభ్యంతరం తెలియజేస్తున్నాం.

(19)

# సుడిగాలిలోని దీపం

రచన:
శ్రీమతి ఆర్. వసంత

రహీం కారును తోలుతూ వున్నాడు. గోపీబాబు ముందు సీటులో కూర్చొని బాధతో ఏమీ మాట్లాడకుండా, మౌనంగా వుండసాగాడు. రాధాదేవి ఆఫీసులోని ఆప్యాయత, మిగతవాళ్ళు తనపై చూపే ప్రేమాభిమానాలకు, అటు రవిబావ, మామయ్య బాగోగులను చూడాలని ఆత్రుత. ఎటూ ఎవరికి ఏమీ బదులు చెప్పలేక పోసాగింది పాపం. ఏదేదో ఆలోచించుకొంటూ వుండసాగింది.

ఇంతలో డ్రైవర్ రహీం సడన్‌గా బ్రేక్ వేసి, కారును నిలిపాడు. రాధాదేవి ఆత్రంగా ''ఏమిటి రహీం ... ఏమయింది?'' అన్నది.

రహీం ఒకచేత్తో గుండెను పట్టుకొని బాధతో ''గుండె నొప్పిగా వుందమ్మా!'' అని అన్నాడు.

రాధాదేవికి ఏమి చేయాలో తెలియక పోయింది. ఫ్లాస్కులో చూచింది. కాళీగా వుంది. వెంటనే డోరు తెరచుకొని ఎదురుగా వుండే కిల్లీకొట్టుకు వెళ్ళి సోడా తీసుకవచ్చి అందిస్తూ ''రహీం! యీ సోడా త్రాగు - తగ్గుతుంది'' అన్నది.

రహీం మెల్లగా త్రాగుతూ వుండగా, గోపీబాబు బాధగా ''మీరు లేని యీ ప్రాణాలు ఎందుకు? వెళ్ళిపోతే బాగుండు!'' అని అనసాగాడు.

రాధాదేవి ''బాబూ! అన్నీ తెలిసిన నీవూ యిలా యిలా అంటూవా? నన్ను ఎందుకు అర్థం చేసుకోరు?'' అన్నది.

కాళీ సీసా కిల్లీవానికి అందించి వచ్చింది. 10 నిముషాలు తర్వాత ''ఏమి ఇప్పుడైనా తగ్గిందా?'' అన్నది.

రహీం లేదని చేత్తో గుండె పట్టుకొని అన్నాడు.

రాధాదేవి ''బాబూ! నీవు వెనుక కూర్చో - నేను డ్రైవ్ చేస్తాను,'' అని తాను డ్రైవరుసీటులో కూర్చొని కారును స్టార్ట్ చేసింది.

రహీం ప్రక్కన కూర్చున్నాడు. గోపీబాబు యంత్రం లాగా వెనుక కూర్చున్నాడు, రహీం రాధాదేవి కారు నడపడం యిదే మొదటిసారిగా చూడసాగాడు.

రాధాదేవి ''రహీం! నాకు తెలిసి నీకు గుండెనొప్పి రావడం యిది రెండవసారి. ఎవరైనా డాక్టరుకు చూపించావా?'' అన్నది.

''లేదు, అమ్మగారూ!''

రాధాదేవి టైం చూసుకొన్నది. సాయంత్రం 7-30 గం॥లు కావస్తుంది. ''సరే - డాక్టరు దగ్గరకు వెళ్ళి, తర్వాత యింటికి పోదాం!'' అన్నది.

రాధాదేవి తన కారును దుర్గా నర్సింగ్ హోమ్ దగ్గర ఆపింది. చెరోప్రక్కన రహీంను పట్టుకొని, మెల్లగా నడిపించుకొంటూ డాక్టరు గదికి తీసుకవెళ్లారు. రాధాదేవిని చూచి డాక్టరు సి. వి. రావు ''రండి, రాధాదేవిగారూ.... రండి!'' అని స్వాగతం పలికాడు.

రాధాదేవి రహీంను చూపిస్తూ ''డాక్టర్! వీరికి నాకు తెలిసి రెండు పర్యాయాలు గుండెనొప్పి కలిగింది. ఇంతకు ముందు ఎన్ని సార్లు వచ్చిందో నాకు తెలియదు. దయచేసి వీరిని పరీక్షించండి!'' అన్నది.

(64-వ పేజీ తరువాయి)

కనుక ఈ విషయములన్నీ తేలేవరకూ, ఈ పంచాయతీ ఇతర వ్యవహారాలగురించికూడా, పై అధికారులు వచ్చి విచారణ చేసేవరకూ ఈ వేలం కార్యక్రమములు నిలుపుదల చేయించవలసినదిగా మీ ఘనతనుగూర్చి మిక్కిలిగా కోరడమైనది. చిత్తగించగలరు.

ఇట్లు, తమ విధేయులు,

రంగాపురం గ్రామ పంచాయతీ ప్రజలు.

విజ్ఞప్తిపత్రం చదవడం పూర్తయింది. ప్రెసిడెంటుగారికి ముచ్చెమటలు పోసుకొచ్చాయి. దరఖాస్తుని అటూ ఇటు తిప్పి చూసాడు. మూడువందల యాభై సంతకాలు! ప్రజానీకంకేసి నీరసంగా చూశాడు. ఎవరూ ఆయనకు సానుభూతి చూపించేవారుగానీ, సహకరించేవాళ్ళుగాని కనిపించలేదు.

వెంటనే వేలం విషయం నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి, త్వరత్వరగా అక్కడినించి నిష్క్రమించాడు పాపశాలస్వామి ఉక్రోషంతో.

ప్రజలంతా ఇది తమ ఐక్యతకి ప్రథమ విజయమని, గ్రామచరిత్రలో ఇది నిజంగా ఒక కొత్త మలుపని పొంగిపోతూ, ఉత్సాహంగా బారులుదీరి ఇళ్ళవేపు నడిచారు!